విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 285 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 7 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ప్రపంచం దృష్టిని

# ఆకర్షించే వేదిక




- రేపు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...
- ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్
- ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు
- రియల్ టైమ్ గవర్నెన్స్ సహా ఏపీ మోడల్‌ను ప్రపంచానికి వివరించనున్న చంద్రబాబు

**అమరావతి**

ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత – సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు. - మిగతా 2లో



భారత వ్యవసాయ

## ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

- ప్రధాని మోదీ
- వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి
- భారత వ్యవహాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి
- దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి

ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు

# అస్వస్థత



- చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు
- శాసనమండలిలో మళ్లీ స్వల్ప అస్వస్థత గురైన విపక్ష నేత బొత్స సత్యనారాయణ
- బీపీలో హెచ్చుతగ్గులు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు బొత్స

**అమరావతి**

వైఎస్సార్సీపీ నేత, ఏపీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ అస్వస్థత కు గురయ్యారు. బొత్స సత్యనారాయణ ఆరోగ్యం నిలకడగా లేనట్లు తెలుస్తుంది. ఇటీవల తరుచూ ఆయన అస్వస్తకు గురవ్వడమే దానికి నిదర్శనం. వారం రోజుల క్రితం ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. - మిగతా 2లో

- రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్
- కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి కుటుంబం, బూనేటి చాణక్య ఆస్తుల జప్తు
- డిస్టిలరీల నుంచి 15 నుంచి 20 శాతం ముడుపులు వసూలు చేశారని ఆరోపణ
- పారదర్శక విధానాన్ని మార్చి మాన్యువల్ విధానంతో అక్రమాలు

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో

# ఈడీ దూకుడు

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెం ట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసుకు సం బంధించి ప్రధాన నిందితులుగా ఉన్న కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఇతర నిందితులకు చెందిన రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేస్తున్నట్లు శుక్రవారం ఈడీ అధికారికంగా ప్రకటిం చింది. మనీ

మిగతా 2లో






# బీపీ కమిటీ నివేదిక తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు



**విజయవాడ :** ఏపీ పాలిటిక్స్‌లో స్థానిక పోరు ఊరిస్తోంది. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్ పెడతారని ఊహాగానాలు వినిపించినప్పటికీ..ఇప్పటికీ ఓ క్లారిటీ లేదు. జనగణన అడ్డంకిగా మారిందన్న ప్రచారం ఓవైపు..స్టేట్ ఈసీ రివ్యూస్..లోకల్ బాడీ పోల్స్‌పై సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తున్నాయి. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగుస్తుంది. మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం అయిపోనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక వరుసపెట్టి జూన్ లోపు స్థానిక ఎన్నికలను పూర్తి చేయాలనుకుంది ఏపీ సర్కార్. కానీ ఇంతలోనే ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ అమలు దిశగా అడుగులు వేసింది. ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక బీసీ కోటా పెంపుపై ఏదో ఒక నిర్ణయం తీసుకున్నాకే..లోకల్ ఫైట్‌పై ముందడుగు వేస్తారన్న టాక్ బయలుదేరింది.మరోవైపు రాష్ట్ర ఎన్నికల కమిషన్..ఎన్నికల ఏర్పాట్లలో బిజీగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? ఎంతమంది అనర్హులు ఉన్నారనే వివరాలను సేకరిస్తోంది. ఈ నెల 20 నాటికి ఈ కసరత్తు పూర్తి చేసి..ఓటర్ల జాబితాను ఫైనల్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీని ప్రకారం..ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్న పంచాయతీలకు గడువు ప్రకారం..ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ రెడీగా ఉన్నట్లే. కానీ పల్లె పోరుపై సర్కారు ఆలోచన మాత్రం వేరేగా ఉందట. ఏప్రిల్ 2నే గ్రామాల స్థాయిలో పంచాయతీలకు గడువు ముగిసిపోను న్నా.. ఈ ఎన్నికలకు బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.బీసీ రిజర్వేషన్లపై మిశ్రా కమిషన్ అధ్యయనం చేస్తోంది. ఆ రిపోర్ట్ వచ్చిన తర్వాత..ప్రభుత్వం అధ్యయనం చేసి..ఎన్నికలకు వెళ్లనుందని అంటున్నారు. ఈ ప్రాసెస్‌కు కొంత టైమ్ పట్టే అవకాశం ఉంటుంది. ఇక రిజర్వేషన్లపై ఎలాగూ న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాటిన్నింటిని సాల్వ్ చేసుకుని..బీసీ కోటాను పెంచే లోకల్ బాడీ ఎన్నికలపై ముందుకెళ్లాలని సర్కార్ భావిస్తోందట.ఇలా స్థానిక పోరుపై ఎప్పటికప్పుడు అప్ డేట్స్ కమింగ్ సూన్ అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసినా..కూటమి ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను కాస్త ఆలస్యంగా నిర్వహించే యోచనలోనే ఉందంటున్నారు. ఏప్రిల్‌లోపు ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతున్న టైమ్‌లోనే ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. లోకల్ బాడీస్‌లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచాలని డిసైడ్ అయింది. ఈ క్రమంలో సెన్సేషనల్ డెసిషన్ తీసుకుంది కూటమి ప్రభుత్వం.బీసీ కోటా పెంపు సాధ్యాసాధ్యాలు, న్యాయ సమస్యల అధ్యయనానికి కమిషన్ వేసింది సర్కార్. బీసీలకు రాజకీయంగా మేలు చేసే ఉద్దేశంతో ఏకంగా 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు స్టార్ట్ చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది సర్కార్. ఈ కమిషన్ పూర్తిగా అధ్యయనం చేసి తన నివేదికను ప్రభుత్వానికి ఇస్తుంది. 45 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కూడా ఏకసభ్య కమిషన్‌కు కాల పరిమితిని విధించింది సర్కార్. కమిషన్ ఇచ్చే రిపోర్ట్‌ను బేస్ చేసుకుని బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వం డెసిషన్ తీసుకోనుంది.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుని ఎన్నికలకు వెళ్తే తమకు ఇంకా అడ్వాంటేజ్ మారుతుందని..బెటర్ రిజల్ట్స్ వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ఎలాగూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం ట్రంప్ కార్డుగా వాడుకునేందుకు ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. అయితే రిజర్వేషన్లు పెంపు హామీకి కూటమి సర్కార్ కట్టుబడి ఉన్నప్పటికీ, సుప్రీంకోర్టు నిబంధనలు అడ్డుగా మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పే..బీసీ రిజర్వేషన్ల పెంపునకు సమస్యలు తెచ్చి పెడుతోంది. ఏపీలో ఇప్పటికే బీసీలకు 24 శాతం రిజర్వేషన్ అమలవుతోంది. దీనిని 34 శాతానికి పెంచితే మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరి సుప్రీంకోర్టు పెట్టిన కోటా దాటిపోనుంది.ఇటీవల తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు పెట్టిన పరిమితిని దాటాలని ప్రయత్నించినా, లీగల్ సమస్యలు వచ్చి కోర్టుల్లోనే ఆగిపోయిన పరిస్థితి. అయితే ఈ సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకునే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను ఫాలో అయ్యే ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. అందుకే ముందుగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని అంటున్నారు.ఎలాంటి చట్టపరమైన సమస్యలు ఎ

రాకుండా సూచనలు ఇవ్వాలని ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్‌కు సూచించింది ప్రభుత్వం. ఒకవేళ కమిషన్ రిపోర్ట్ బేస్ చేసుకుని జీవోనో ఆర్డినెన్సో జారీ చేస్తే..లీగల్ సమస్యలు వచ్చినా కేంద్రంతో చర్చించి బీసీ కోటా పెంపునకు లైన్ క్లియర్ చేసుకోవాలని భావిస్తున్నారట కూటమి పెద్దలు. ఒకవేళ చట్టపరంగా రిజర్వేషన్ల పెంపునకు సమస్యలు వస్తే..పార్టీపర ంగా బీసీలకు అధిక సీట్లు కేటాయించే యోచనలో కూడా ఉన్నారట. ఈ నేపథ్యంలో ఏపీలో పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.

# క్రిస్టియన్ కార్డు ఎవరికి లాభం... ఎవరికి నష్టం



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం 'మతం' చుట్టూ సాగుతున్న రాజకీయం పెను దుమారం రేపుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒక నిర్దిష్ట మతానికే పరిమితమైన పార్టీగా చిత్రీకరించడంలో తెలుగుదేశం కూటమి వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా శాసనమండలి వేదికగా జరిగిన పరిణామాలు, సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు వైసీపీని తీవ్రమైన ఆత్మరక్షణలో పడేశాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం నుంచి మతపరమైన అంశాల వైపు మళ్లుతోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత విశ్వాసాలను ఆసరాగా చేసుకుని, ఆ పార్టీని ఒక క్రిస్టియన్ పార్టీగా ముద్ర వేయడం ద్వారా హిందూ ఓటు బ్యాంకును దూరం చేయాలనేది టీడీపీ పక్కా వ్యూహంగా కనిపిస్తోంది.శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా మండలి చైర్మన్ మోషేన్ రాజు, జగన్మోహన్ రెడ్డిలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. తామంతా హిందువులమని, వారు క్రిస్టియన్లని ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది. దీనిపై మోషేన్ రాజు తాను హిందువునని స్పష్టం చేయడం, అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పడంతో సభలో ఆ వివాదం ముగిసినట్లు కనిపించినా, అసలు కథ సోషల్ మీడియాలో మొదలైంది.సభలో అచ్చెన్నాయుడు వెనక్కి తగ్గినప్పటికీ, టీడీపీ సోషల్ మీడియా విభాగం మాత్రం మోషేన్ రాజు గతంలో చర్చీల్లో పాల్గొన్న వీడియోలు, ఆయన మతపరమైన నేపథ్యాన్ని సూచించే ఫొటోలను బయటపెట్టింది. "నోటితో హిందువునని చెబుతూ, ఆచరణలో క్రిస్టియానిటీని పాటిస్తున్నారు" అనే అర్థం వచ్చేలా చేస్తున్న ప్రచారం వైసీపీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం వల్ల పార్టీ నాయకత్వం సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చ జరగాలని వైసీపీ పట్టుబట్టింది. ప్రభుత్వం చర్చకు వెనకాడుతోందని ప్రచారం చేసుకున్న వైసీపీకి, తీరా చర్చ మొదలయ్యాక సీన్ రివర్స్ అయ్యింది. చర్చను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో వైసీపీ సభ్యులు విఫలమయ్యారు. కేవలం సాంకేతిక అంశాల మీద కాకుండా, భావోద్వేగ అంశాల మీద ప్రభుత్వం చేసిన దాడిని వారు తిప్పికొట్టలేకపోయారు. వైసీపీ హయాంలోనే అపవిత్రం జరిగిందని, హిందూ ధర్మంపై ఆ పార్టీకి గౌరవం లేదని మంత్రులు చేసిన ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. జగన్ 'డిక్లరేషన్' అంశాన్ని కూడా దీనికి ముడిపెట్టడంతో, వైసీపీ కేవలం ఒక మతానికే కొమ్ముకాస్తోందనే భావనను కలిగించడంలో టీడీపీ కూటమి సక్సెస్ అయ్యింది.రాజకీయాల్లో ఒకసారి ముద్ర పడితే దాన్ని చెరిపేసుకోవడం చాలా కష్టం. గతంలో బీజేపీపై ఉన్న 'హిందూత్వ' ముద్రను ఆ పార్టీ బలంగా వాడుకోగా, ఇప్పుడు వైసీపీపై పడుతున్న 'క్రిస్టియన్ పార్టీ' ముద్రను టీడీపీ ఎన్నికల అస్త్రంగా మలుచుకుంటోంది. జగన్మోహన్ రెడ్డి తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెబుతున్నా, పార్టీలోని కీలక నేతల మతపరమైన నేపథ్యాలను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టడం ద్వారా వైసీపీని హిందూ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. దీనివల్ల తటస్థంగా ఉండే హిందూ ఓటర్లు వైసీపీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. తిరుమల వంటి సున్నితమైన అంశాల్లో తడబడటం, సొంత పార్టీ నేతల మతపరమైన క్లారిటీ లేకపోవడం వైసీపీకి పెద్ద మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి.

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు...

-మొదటిపేజీ తరువాయి

లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈ ఆస్తులను జప్తు చేశారు. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం.. జప్తు చేసిన ఆస్తుల్లో కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, బూనేటి చాణక్య, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులకు చెందిన బ్యాంక్ బ్యాలెన్సులు, ఫిక్సడ్
డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఏపీలో 2019కి ముందు మద్యం వ్యాపారం పారదర్శకంగా, డిజిటల్ ట్రాకింగ్‌తో జరిగేదని, అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కావాలనే ఆటోమేటెడ్ విధానాన్ని రద్దు చేసి మాన్యువల్ విధానాన్ని తీసుకొచ్చిందని ఈడీ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా అధికారులకు విచక్షణాధికారాలు కట్టబెట్టి, తమకు నచ్చిన బ్రాండ్లకు అనుకూలంగా వ్యవహరించారని దర్యాప్తులో తేలింది. ఆర్డర్లు ఇవ్వాలంటే 15 నుంచి 20 శాతం ముడుపులు ఇవ్వాలని డిస్టిలరీలను సిండికేట్ సభ్యులు డిమాండ్ చేశారని, నిరాకరించిన వారి చెల్లింపులు నిలిపివేశారని ఈడీ ఆరోపించింది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.3,500 నుంచి రూ.4,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. వసూలు చేసిన ముడుపులను హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాచిపెట్టి, అక్కడి నుంచి తరలించినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో కీలక నిందితులు 'సిగ్నల్' వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా సంభాషణలు జరిపారని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని ఈడీ స్పష్టం చేసింది.

## ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స అందించారు. కాగా ఆ తర్వాత ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కానీ మళ్లీ నేడు మండలిలో మాట్లాడుతున్న బొత్స మరోసారి అస్వస్థతకు గురయ్యారు. మండలిలో మరోసారి అస్వస్థతకు గురైన బొత్స: ద్రవ్య వినిమయ బిల్లు పై ప్రసంగిస్తుండగా బొత్స అస్వస్తతకు లోనయ్యారు. వెనక్కి తుల్లి పడబోతుండగా మరో సభ్యుడు పట్టుకున్నారు. బొత్స ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన మండలి ఛైర్మన్ సభను ఓసారి వాయుదా వేశారు. సభ నుంచి తన ఛాంబర్‌కు వచ్చిన బొత్సకు అసెంబ్లీలోని వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. బొత్సకు బీపీ కాస్త ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు బొత్సకు చికిత్స అందించే వైద్యులతో మాట్లాడి మందులు ఇచ్చి పంపారు.

### హైదరాబాద్‌కు బొత్స

కాసేపటికే తిరిగి సభకు వచ్చిన బొత్స ద్రవ్య వినిమయ బిల్లుపై ప్రసంగించారు. తిరిగి మరోసారి స్వల్ప అస్వస్తతకు గురి కావడంతో విశ్రాంతి తీసుకోవాలని సూచించినా వినకుండా ప్రసంగాన్ని ముగించే వరకు ఆయన మాట్లాడారు. అనంతరం అసెంబ్లీ లోని చాంబర్?కు రాగా వైద్యులు మరోసారి పరీక్షించారు. బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్?లో రెగ్యులర్?గా చికిత్స అందించే వైద్యులతో మాట్లాడిన బొత్స వారి సూచన మేరకు మరో సారి అక్కడకే బయలు దేరారు. చికిత్స కోసం శాసన సభ నుంచి నేరుగా హైదరాబాద్? కు బయలు దేరారు. పయ్యావుల పరామర్శ: మంత్రి పయ్యావుల కేశవ్? బొత్స ఆరోగ్య పరిస్థితిపై వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బొత్స పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. తగినంత విశ్రాంతి తీసుకోవాలని బొత్సకు సూచించారు.

## ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

### సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

### ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

## భారత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశా లతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాల న్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసా యాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు. "వ్యవసాయం సుదీర్ఘకాలం నుంచి దేశాభివృద్ధికి వ్యూహాత్మక స్తంభంగా ఉంది. ఆ ఆలోచనతోనే మా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేసింది. దాదాపు 10కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్లకుపైగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా లబ్ధి పొందారు. ఎంఎస్పీ సంస్కరణల వల్ల రైతులకు ఒకటన్నర రెట్ల ఆదాయం లభిస్తోంది. సంస్థాగత క్రెడిట్ కవరేజీ 75శాతానికి పెరిగింది. పీఎం పసల్ యోజన ద్వారా 2లక్షల కోట్ల మేర బీమా చెల్లింపులు జరిగాయి. అనేక ప్రయత్నాల వల్ల రైతుల చాలావరకు నష్టాలు తగ్గాయి. వారికి ఆర్థిక భద్రత లభించింది. ఫలితంగా వ్యవసాయ రంగం ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది."

### ఆ పంటలపై స్పెషల్ ఫోకస్

2026-27 బడ్జెట్?లో జీడిపప్పు, కోకో, శ్రీగంధం లాంటి అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. వంట నూనెలు, పప్పు ధాన్యాలపై ఒక జాతీయ మిషన్, అలాగే ప్రకృతి వ్యవసాయంపై మరో జాతీయ మిషన్? ఏర్పాటు వంటివి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు. "మనం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను పెంచినప్పుడే, మన దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయిలో పోటీకి సిద్ధంగా మార్చగలం " అని మోదీ స్పష్టం చేశారు.

### సేంద్రియ వ్యవసాయంపై దృష్టి

ప్రస్తుత ప్రపంచం ఆరోగ్యం పట్లల మరింత స్పృహతో ఉందని మోదీ అన్నారు. అందుకే సంపూర్ణ ఆరోగ్యం కోసం సేంద్రియ ఆహారంపై ప్రజలు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. "మనం రసాయన రహిత, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ఈ ప్రకృతి వ్యవసాయమే మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరువ అయ్యేలా ఒక రహదారిని నిర్మిస్తుంది" అని మోదీ అన్నారు. భారత సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయం ఒక వ్యూహాత్మక మూలస్తంభమని ఆయన నొక్కి చెప్పారు. తమ ప్రభుత్వం నిరంతరం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దాదాపు 10 కోట్ల మంది రైతులు రూ.4లక్షల కోట్ల ఎక్కువ మొత్తాన్ని పొందారని మోదీ తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ, గ్రామీణ పరివర్తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

## నూకాంబిక ఆలయ పునర్నిర్మాణ కలశ స్థాపన ప్రతిష్ట విఘ్నేశ్వర పూజతో మొదలు





**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 06:** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన, ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెం వెలసిన నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవమును ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో
భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ప్రధాని ఆలయ మండపంలో విఘ్నేశ్వర పూజ, భగవతి పుణ్యాహ వచనము, రుత్విక్ వరుణ, రక్ష సూత్రధారణ, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ట నిరాజనం మంత్రపుష్పం, వేద పారాయణం,మృత్సం గ్రహణం, అంకురార్పణ, హోమ కార్యక్రమాలు, దేవతా హ్వానం, జలాధి వాసనం పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.
దేవదాయు ధర్మాదాయ శాఖ ఆర్ జే సి వేంద్ర తినాదరావు, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం సుజాత
ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కెవిల్ సుధారాణి, విరాళాలు దాతలు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవి కుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,
యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పథకాలపై నగరంలో రైతులకు అవగాహనా కార్యక్రమం





**బాపట్ల,పెన్ సత్తా,మార్చి 6 :**బాపట్ల వ్యవసాయ కళాశాల వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం ఐసీఏఆర్ సబ్ ప్లాన్ సహకారంతో బాపట్ల జిల్లా నగరం గ్రామంలో రైతులకు శుక్రవారం వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ డా.లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం నువ్వు గింజలు మరియు పప్పు ధాన్యాల ఉత్పత్తి తగ్గుతున్నందున వాటి పెంపుదలపై దృష్టి సారించాలని కోరారు.వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు ఈ – క్రాప్ నమోదు మరియు కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు అందించి,వారు జె ఎల్ జి సమూహంగా ఏర్పడితే రైతులు రుణాలు పొందే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు.లీడ్ బ్యాంకు మేనేజర్ కె.శివకృష్ణ రైతులకు అందుబాటులో ఉన్న రుణాల గురించి వివరించి,పంట రుణం రూ.5 లక్షల నుండి 22 లక్షల రూపాయల వరకు ఉంటుందని,ఒక్క సంవత్సర కాలంలో చెల్లిస్తే సబ్సిడీ కూడా అందిస్తామని తెలిపారు.అంతే కాకుండా కిసాన్ డ్రోన్ పథకం ద్వారా ప్రతి గ్రామంలోను డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రూ.5 లక్షల రుణాన్ని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డా. కె.అచ్యుత రాజు కోరారు.ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డా.కె.సుశీల రైతులు వ్యవసాయంతో పాటు పశు సంవర్ధకాన్ని కూడా చేపడితే ఆదాయం పెరుగుతుందని అన్నారు.మార్కెటింగ్ మరియు ఇన్ పుట్ సరఫరాను పెంచుకోవడానికి ఎఫ్ పీ ఓ లను ప్రారంభించాలని కోరారు.డా.ఎస్ హైమా జ్యోతి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా రుణాలు అందజేస్తుందని తెలిపారు.కాబట్టి రైతులు కోళ్లు,గొర్రెలు,మేకల పరిశ్రమలను కూడా స్థాపించుకోవాలని అన్నారు.ఐసీఏఆర్ సబ్ ప్లాన్ కో – ఆర్డినేటర్ డా.బి.అపర్ణ పంటల వైవిధ్యం గురించి వివరించి,ప్రభుత్వ పథకాలు రైతుల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎమ్ఎస్సీ వ్యవసాయ విద్యార్థినీలు జి.చరిష్మా,ఎం.గాయత్రి,గ్రామ టీడీపీ,బిజెపీ అధ్యక్షులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో ఘనంగా మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ట



**శ్రీరంగాపూర్ : పెన్ సత్తా,మార్చి 6 :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో ఈరోజు ముల్లమాంబ గారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కుమ్మర రాష్ట్ర అధ్యక్షుడు నడికూడా జయంత్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అగ్రి శెట్టి వీరయ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం గ్రామ సర్పంచ్ భారతీ ఎల్ల గౌడు సింగిల్విండో చైర్మన్ బి జగన్నాథం నాయుడు వీరి యొక్క ఆధ్వర్యంలో ఈరోజు వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున మొల్లమాంబ గారి విగ్రహ ప్రతిష్టను నిర్వహించడం జరిగింది. 16 వ శతాబ్దపు ప్రసిద్ధ తొలి తెలుగు కవయిత్రి కడప జిల్లా గోపవరంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆమె శ్రీకృష్ణదేవరాయల కాలంలో నివసించారు సరళమైన రమణీయమైన శైలిలో మొల్ల రామాయణం ద్విపద రామాయణం రచించి అచ్చ తెలుగు కవయిత్రిగా చరిత్రలో నిలిచారు సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని ఆరు ఖండాలలో సరళమైన అచ్చ తెలుగులో మొల్ల రామాయణంగా రచించారు. అలాగే తెలుగు సాహిత్యంలో తొలి కవయిత్రిగా కులాన్ని కాకుండా కవిత నైపుణ్యాన్ని ప్రామాణికంగా తీసుకొని అద్భుతమైన శైలిని అందించిన వీరవనిత అని కూడా చెప్పవచ్చు. మొల్లమాంబ గారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంది. మొల్ల రామాయణం తెలుగు సాహిత్య చరిత్రలో అత్యంత ప్రసిద్ధి చెందిన కావ్యం దీనిని సరళతకు నిదర్శనంగా చెప్పుకుంటారు అయితే ఈ యొక్క ప్రతిష్టకు వనపర్తి జిల్లాలో ఉన్నటువంటి నాయకులు మండలాల ఉన్నటువంటి నాయకులు కుల బంధువులు కుల పెద్దలు అందరి సమక్షంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన శాలివాహన సంఘం అధ్యక్షుడు నరేష్ ఉపాధ్యక్షుడు అర్జున్ కార్యదర్శి బాలరాజు కార్యవర్గ సభ్యులుగా ఎస్ రాఘవేంద్ర బి చంద్రబాబు బి జానకి రాముడు బి రాజు బి ఎల్ల స్వామి బి శ్రీరామ్ బి చిన్న రాయుడు తొలి సమయం రిపోర్టర్ వెంకటాపూర్ గ్రామ కుల పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవాలయ ధర్మకర్త గా ప్రమాణ స్వీకారం



**వరంగల్ సిటీ పెన్ సత్తా,మార్చి 6 :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ధర్మకర్తగా లిశ్రీ సిరివోలు శ్రీధర్రావు దేవాలయ సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డావ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ తౌనుపునూరి వీరన్న, శ్రీ కటకం రాములు, శ్రీమతి మయూరి రామేశ్వరరావు, శ్రీ అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, పర్యవేక్షకులు శ్రీ జి. కాంతికుమార్, హరినాథ్ తదితర సిబ్బంది మరియు బంధుమితులు, భక్తులు పాల్గొన్నారు. ఈ
సందర్భంగా చైర్మన్ డావ శివసుబ్ర మన్యం ను సత్కరించారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**వరంగల్ సిటీ పెన్ సత్తా,మార్చి 6 :**పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది
నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి
శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ డివిజన్ గరీబ్ నగర్ మరియు ధర్మారం గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో దోమల మందు పిచ్చికారి

- కుసంగి ఉపసర్పంచ్ సుబ్బారావు ఆర్ అంజయ్య



**(టేక్మాల్ పెన్ సత్తా,మార్చి 6 :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచ్ల ఆధ్వర్యంలో దోమల పిచికారి చేశారు. శుక్రవారం సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వీధుల వారీగా దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. అని గ్రామ ఉపసర్పంచ్ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, నారాయణ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ అంజయ్య, ఉప సర్పంచ్ సుబ్బారావు, మాజీ వార్డు మెంబర్ భూషణం, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బి. సంగయ్య, వార్డు నాయకులు బాలరాజ్, యాదయ్య, మల్లేష్, గ్రామస్తులు, ముజీమ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలు ఉపయోగించుకోండి... వీరభద్ర స్వామి



**పెన్ సత్తా,మార్చి 6 :**చింతకాని మండలం ... డిటి డిసి ప్రోగ్రాం కోడుమూరు పోస్ట్ ఆఫీస్ రాఘవపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కోటమ్మ అధ్యక్షతన జరిగిన పోస్ట్ ఆఫీస్ సేవలు పై ఖమ్మం పోస్ట్ ఆఫీస్ సూపరిడెంట్ శ్రీ వీరభద్ర స్వామి ప్రజలకు ఉపయోగపడే ఇన్సూరెన్స్ పథకాలు, ఆడపిల్లలకు సంబంధించి సుకన్య పథకం, మగ పిల్లలు, వృద్ధులకి ఉపయోగపడే పొదుపు పొదుపు పథకాలు, అకౌంట్లు, పోస్ట్ ఆఫీస్ సేవలను వివరించారు, భద్రాచలం నుంచి సీతారాముల కళ్యాణం సంబంధించి తలంబ్రాలు పోస్ట్ ఆఫీస్ లో బుక్ చేసుకున్న వారికి.. ఇంటిపేరు గోత్రనామాలు తో అభిషేకం చేయించి ఇంటికి పంపించడం జరుగుతుందని చెప్పారు, గ్రామ ప్రజలు అవసరాల కోసం పోస్ట్ ఆఫీస్ వారంలో ఒకరోజు రాఘవపురం గ్రామంలో పెట్టాలని పంచాయతీ ఆధ్వర్యంలో కోరగా సానుకూలంగా స్పందించి ఒకరోజు గ్రామానికి పోస్ట్ ఆఫీస్ సేవలు ఉపయోగపడే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు, భవిష్యత్తులో పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ నరసింహ, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డ్ సభ్యులు దొబ్బల నరసింహారావు, వడ్లమాని రాంబాబు, కాంపల్లి రమేష్, సింగారపు నాగమ్మ, వడ్డే నిరోషా, మేడ నాగేశ్వరి, కోడుమూరు బ్రాంచ్ ఎం రాంప్రసాద్, టి పుల్లారావు, సిహెచ్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు

## రాఘవపురంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**చింతకాని పెన్ సత్తా,మార్చి 6 :**చింతకాని మండలం రాఘవపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాంపల్లి కోటమ్మ అధ్యక్షతన పంచాయతీ పాలకవర్గం సమావేశం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజులు ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉద్దేశం పై పంచాయతీ కార్యదర్శి సురేష్ వివరించారు, గ్రామంలో సమస్యలు గుర్తుంచి, రోజువారి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది, ప్రతిరోజు ఒక కార్యక్రమం సమస్య, అదే రోజు సమస్యకు పరిష్కార మార్గం పూర్తయ్యే విధంగా మాట్లాడుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డు సభ్యులు దొబ్బల నరసింహారావు, వడ్లమాని రాంబాబు, కంపెల్లి దావీద్, సింగారపు నాగమ్మ, వడ్డే నిరోషా, మేడ రాజేశ్వరి పాల్గొనడం జరిగింది

## బంజారాల సమస్యలు పరిష్కరించండి...

- పి ఓ కి వినతిపత్రం సమర్పించిన బంజారా సంఘాల జేఏసీ...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :**బంజారాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ కు వినతిపత్రం సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతంలో జివో నెం.3 ని పునరుద్ధరించి స్థానిక గిరిజనులతోనే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని,షెడ్యూలు ఏరియా ప్రాంతంలో 1/70 యాక్ట్, పిసా చట్టం, ఎల్‌టిఆర్ చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలని పేర్కొన్నారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రంలోని "శ్రీశ్రీశ్రీ సాతి భవాని" అమ్మవార్ల ఆలయ నిర్మాణం మరియు జాతర నిర్వహణ నిమిత్తం ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు.గిరిజన సాధు సంత్‌లకు ప్రత్యేకమైన బడ్జెట్‌ను కేటాయించాలని,తీజ్ పండుగ జరుపుకునేందుకు నిధులు కేటాయించాలని, భద్రాచలం రామాలయం లో హతీరామ్ మఠంను ఏర్పాటు చేయాలని కోరారు. సేవాలాల్ మహరాజ్ జయంతికి ప్రభుత్వం ఇస్తున్న నిధులను సాధులచే జయంతి కార్యక్రమ నిర్వహణ నిమిత్తం ఖర్చు చేయించాలని,. ప్రతి మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ కమ్యూనిటీ భవనాల ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో సుమారు 4 లక్షలకు పైగా బంజారా జనాభా ఉందని,. భావితరాల వారికి బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను అందించేందుకు జిల్లాలో బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందు కు బంజారా మ్యూజియంను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన బంజారాలకు సంబంధించిన చారిత్రక చిహ్నాలను నెలకొల్పాలని తెలిపారు. గిరిజనులకు ట్రైకార్ రుణాలపై ప్రభుత్వం స్పందించిన సకాలంలో నిధులు విడుదల చేసి గిరిజనుల అభ్యున్నతికి దోహపడాలని కోరారు.అనంతరం జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, గణేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి కాన్సిరామ్, కేశవ్ నాయక్, భద్రు నాయక్ ఆధ్వర్యంలో పి ఓ కి శాలువ సత్కారం చేశారు.

## భద్రాచలంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ 287వ జయంతి వేడుకలు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :**ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు,

బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్ రావు అన్నారు.

శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనం లో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ ఉత్సవ కమిటీ భద్రాచలం నియోజకవర్గ ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయ పరకారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత సేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారతదేశంలో 10 కోట్లకు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు.

అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ, గురునానక్ ,గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహనీయుడనీ, సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు , సంఘసంస్కర్త, ఆయనను బంజారా లు తమ ఇష్ట దైవంగా పూజిస్తారని, ఆయన ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లాలోని గుత్తి సమీపంలోని సేవాగడ్ (రామచంద్రపురం) లో జన్మించారని, అహింస, శాంతి మరియు మానవత్వాన్ని ఆయన బోధించేవారని, ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన ప్రజలకు హితబోధ చేసేవాడని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పి వి టి జి అధికారి గన్యా ,బంజారా సంఘం నాయకులు భూక్యా రంగా, లకావత్ వెంకటేశ్వర్లు, బన్సీలాల్, మోహన్ లాల్, గోవింద్, భూక్యా రంజిత్, రాందాస్, భూక్య సాయి కౌశిక్, , నాగులు, వంకుదోత్ కృష్ణ, బిక్ష, సైదులు, శీతల నాయక్, రాందాస్, మోహన్ నాయక్, కోటి, జుంకీలాల్, సీతయ్య నాయక్, మదన్ నాయక్, మదర్, బంసిలాల్ ,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందాం



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- డబ్ల్యూజేఐ వినతికి రాష్ట్ర మంత్రి పొంగులేటి సానుకూల స్పందన
- నియోజక వర్గ కేంద్రాల్లో 'ఇందిరమ్మ మోడల్ హౌస్' లను ప్రెస్ క్లబ్బులకు ఇవ్వాలని డబ్ల్యూజేఐ సూచన
- ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో డబ్ల్యూజేఐ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కొన్ని నిబంధనలను మార్చాలని విన్నపం

**ఖమ్మం: పెన్ సత్తా,మార్చి 6 :**ఖమ్మం జిల్లా కేంద్రంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో మంత్రి పొంగులేటిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు, జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నియోజక వర్గ కేంద్రాల్లో అధునాతన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామన్నారు.

అంతకు ముందు, ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు ఏ మాత్రం సరి పోవడం లేదని, అక్కడ కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని, ఎక్కువ మంది కూర్చోవడానికి ఇబ్బందిగా వుందని డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. కొత్త ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి, అధునాతన భవనం నిర్మించాలని కోరారు. అలాగే, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ స్థలాలను కేటాయించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలను చేపట్టాలని, వీటి నిర్మాణాలు పూర్తి అయ్యే వరకూ తాత్కాలికంగా నియోజక వర్గాల్లో నిరుపయోగంగా వున్న వున్న ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. అవకాశం వున్న చోట ఇందిరమ్మ మోడల్ హౌసులను ప్రెస్ క్లబ్బుల నిర్వహణకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో ప్రాతినిధ్యం కల్పించండి**

'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులకు ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని మంత్రి పొంగులేటిని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇది 2017లో ట్రేడ్ యూనియన్ యాక్టు క్రింద నమోదు చేయబడిన సంస్థని, 'భారతీయ మజ్దూర్ సంఘ్'కు అనుబంధంగా పని చేస్తుందని చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ సంఘానికి అక్రిడేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం దొరక లేదని తెలిపారు. తమ యూనియన్ ప్రతినిధులకు కూడా ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు కూడా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

**అక్రిడేషన్ కార్డుల జారీలో ఇబ్బందికరమైన నిబంధనలను మార్చండి**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025'లో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు (చిన్న పత్రికలు) అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా లేదని తెలిపారు.

అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం జిల్లా కేంద్రంలో ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్, ఒక మండల జర్నలిస్ట్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఒక వేళ జిల్లా కేంద్రంలో పత్రికను ముద్రిస్తే, ఒక కార్డు అధనంగా ఇస్తున్నారని వివరించారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరిపోనందున, ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని, పని చేస్తున్న డెస్క్, వెబ్ సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సమావేశం



**చేగుంట /పెన్ సత్తా,మార్చి 6 :**

చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శు క్రవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో నేడు 06.03.2026 న చేగుంట మండలం లోని అన్ని గ్రామ పంచాయతి కార్యాలయములలో సర్పంచులు ,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పంచాయతి కార్యదర్శులు, గ్రామస్థాయి అధికారుల తో సమావేశం ఏర్పరచి 99 రోజుల కార్యాచరణ నిర్వహించి, కార్యక్రమంలో గ్రామాలలో పౌరసేవలు మరియు పెండింగ్ ఫైల్ ను గుర్తించి తేది 15.03.2026 వరకు లక్ష్యాలను పూర్తి చేయుటకు గాను ఒక ప్రణాళికను ఏర్పాటు చేయనైనది మరియు నేటి కార్యాచరణలో భాగంగా అన్ని గ్రామపంచాయతి కార్యాలయము లలో మరియు గ్రామపంచాయతి పరిసరాలు పరిశుభ్ర పర్చనైనది, ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో చేగుంట మండల్ వివిధ గ్రామాల కార్యదర్శులు సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ సభ్యులు, మండల పరిషత్ సభ్యులు, పాల్గొన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వసంత పాటిల్‌ను జిల్లా కోర్టు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ కలెక్టర్ అంకిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :**అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారుల తో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా కోతులు, వీధి కుక్కల సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. రహదారుల భద్రతను మెరుగుపరచేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందించే భోజన వసతులపై కూడా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాలు బ్రతుకు ఆగం కార్యక్రమం కింద విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు.

మహిళా సాధికారత దిశగా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరు, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా చేర్చే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల అమలును జిల్లా స్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తామని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మొగిలిపాక గ్రామస్తులు నాయకులు.




**వలిగొండ మండలం పెన్ సత్తా,మార్చి 6 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో.

మొగిలి పాక గ్రామానికి చెందిన ముద్దసాని మాదిరిమ సాగర్ రెడ్డి ఏకైక పుత్రిక సాహితి ప్రీతంల వివాహం దేవికి కన్వెన్షన్ నాగోల్ లో 6-3-26 న జరిగింది...లి

ఈ వివాహ వేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి నాయకులు ముద్దసాని డాక్టర్ చందు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, జై సింహా రెడ్డి, తదితరులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## చింతకాని మండల తహసీల్దార్ కార్యాలయం నందు మొక్కజొన్న సాగు రైతుల కమిటీ ధర్నా....



**చింతకాని పెన్ సత్తా,మార్చి 6 :**మార్చి 15 లోపల ప్రతి గ్రామం లో మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలని

లైసెన్స్ లేకుండా గ్రామాలలో వ్యాపారం పేరుతో రైతుల దగ్గర పంట కొనుగోలు చేసి అట్టి నగదు ఇవ్వకుండా మోసం చేసే వారిని కట్టడి చెయ్యాలని, ఎలాంటి పరిమితి విధించకుండా మొత్తం పండించిన పంటను రైతుల దగ్గర నుండి కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ధర్నా అనంతరం చింతకాని మండల తహసీల్దార్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చినారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మీరు విన్నవించిన సమస్యలను-డిమాండ్లను గౌరవ జిల్లా కలెక్టర్కు పంపిస్తామని తెలియజేసినారు.ఈ ధర్నా లో ఐక్య రైతు సంఘ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరావు,మొక్కజొన్న రైతు కమిటీ అధ్యక్షులు కూచిపూడి విజయ్ కుమార్,రైతు సంఘ ఉపాధ్యక్షులు పోలూరి మోహన్ రావు,కార్యదర్శి నాగయ్య నారపోగు,కమిటీ సహాయ కార్యదర్శి ప్రసాద్ , కోశాధికారి వెంకటేశ్వర్లు వివిధ గ్రామ ల నుండి వచ్చిన కమిటీ సభ్యులు బూర వెంకట్రావు,పోలూరి ప్రభాకర్, ఖాజామియా, బాబు, మహేష్, వాసు, వెంకటేశ్వర్లు రామయ్య, గోవిందు,రామారావు, నరసింహారావు, నాగేశ్వరావు, నాగ శ్రీనివాస్, గోవిందు, కోటయ్య, వెంకటరావు, వీరబాబు, రాంబాబు, కోటేష్ రైతులు పాల్గొన్నారు

నాగయ్య నారపోగు
కార్యదర్శి
మొక్కజొన్న రైతు సంఘము
చింతకాని మండలం

## 800 రోజుల్లో చేయలేనిది 99 రోజుల్లో చేస్తారా..?

- ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలకే దిక్కులేదు..
- రైతు భరోసా ఎక్కడ..?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :**800 రోజుల్లో చేయలేనిది ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల్లో సాధించగలరా అని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని పేరు మార్చి హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాపుల్లో దొరకాల్సిన యూరియాను యాపుల్లో పెట్టారని, ఆ యాప్ లో కూడా యూరియా దొరకక రైతులు రైతు వేదిక చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నాటి నుంచి హడావిడి సృష్టించడం తప్ప ఒక్క పని పూర్తి చేసిన పాపాన పోలేదని చెప్పారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వలేదని, రూ.2వేల నుంచి 4 వేలకు పెంచుతామన్న పెన్షన్ ఊసేత్తడం లేదని విమర్శలు గుప్పించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని వాగ్దానం ఇచ్చి వారికి నేటికి ఇస్తానన్న రూ.2500 కూడా ఇవ్వలేదని అన్నారు. చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఎక్కడా..?, అలాగే నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం పేరిట అప్లికేషన్లు స్వీకరించి మూలన పడేశారని పేర్కొన్నారు. ఏడాది లోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అని చెప్పి నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని తెలిపారు. దాంతో ఈరోజు భద్రాద్రి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కి నిరసన చేపట్టిన దాఖలాలు కళ్ళముందు కట్టినట్టు కనిపిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కొత్తగూడెం మున్సిపల్ కార్మికులకు అందాల్సిన అలవెన్స్ లు కూడా ఇవ్వడం లేదని చెప్పారు.



డైవర్షన్ పాలిటిక్స్ ఆపి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా,మార్చి 6 :** భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహా పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్,అత్త భూక్య అచ్చమ్మ మామ భూక్య బాసు ( భాస్కర్) ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చమ్మ భూక్య బాసు ( భాస్కర్) ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చూ , పి సుమన్ లు సహకరించారు.

## శ్రీ భట్టి మైసమ్మ హోటల్ ప్రారంభం.










**వలిగొండ మండలం, పెన్ సత్తా,మార్చి 6 :**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు కు నూతనంగా శ్రీ బట్టి మైసమ్మ తల్లి హోటల్ ను.

వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి పాల్గొన్న ప్రారంభించారు.

మీడియాతో మండల నాయకులు పాశం సత్తిరెడ్డి,వంగాల అశోక్ గౌడ్ , బెలిదే నాగేశ్వర్ సేటు, బత్తిని సహదేవు, మారగోని నరసింహ, మరియు హోటల్ ఓనర్లు కే సతీష్,వి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, బయట రోడ్డు పక్కన నిలబడి బండ్ల మీద టిఫిన్ చేయడం అంత మంచిగా ఉండదని,

గాలి దుమ్ము మనం తినే ఆహార పదార్థములో పడడం జరుగుతుందని,

కస్టమర్లు గమనించుకోవాలని ఒకసారి శ్రీబట్టి మైసమ్మ తల్లి హోటల్ కు వచ్చి, టిఫిన్ మెయిల్స్ భోజనం చేసి రుచిఎలా ఉందో చెప్పగలరని మాట్లాడినారు ఈ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అభిమానులు నాగారం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ మండలం పెన్ సత్తా,మార్చి 6 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండలంలోని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపురం గ్రామంలో గుంజ యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగినది, వారి మరణం పట్ల వారి కుమారుడికి గుంజ రాజు కు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 హార్దిక సహాయం అందజేసి వారి కుటుంబానికి సంతాప సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి నరేష్, మాజీ సర్పంచ్ కావటి మత్యగిరి, సోషల్ మీడియా కన్వీనర్ కావటి సత్యనారాయణ, సిపిఐ నాయకులు ఎల్లంకి మహేష్, ఓర్సు స్వామి, గ్రామస్తులు సింగన బోయిన నరసింహారాజు, గుంజ యాదగిరి, గుంజ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన న్యాయవాది మామిడి వెంకటరెడ్డి.



**వలిగొండ మండలం పెన్ సత్తా,మార్చి 6 :**వలిగొండ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దసూ నరసింహ కుమారుడు వంశీ కిషోర్ స్వర్ణ ల వివాహం తేదీ 6-3-26 న శివ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగింది...ఈ వివాహ వేడుకలలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, వలిగొండ మాజీ సర్పంచ్ పల్సర్ రమేష్, నవతెలంగాణ రిపోర్టర్,వార్డ్ మెంబర్ కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## వేసవి కాలంలో గుడ్ల ధరల తగ్గుదల



కోడిగుడ్డు ధరలు భారీగా తగ్గాయి. సాధారణంగా వేసవి కాలంలో గుడ్ల ధరలు తగ్గుతుంటాయి. కానీ ఈసారి ఇజ్రాయెల్, అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా ఒక్కసారిగా దారుణంగా పతనమయ్యాయి. పరస్పర దాడులతో పశ్చిమాసియా రగులుతోంది. ఆరు రోజులుగా డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా దేశాలు పరస్పర దాడులు చేసుకుంటున్నాయి. దీనితో ఎక్కడికక్కడ ఎగుమతులు నిలిచిపోవడం కూడా గుడ్ల ధరలు పడిపోవడానికి కారణం.ఎగుమతులు నిలిచిపోవడంతో పౌల్ట్రీ పరిశ్రమకు భారీ మొత్తంలో నష్టం చేకూరుతుంది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల కారణంగా పోర్టులు, ఎయిర్ పోర్టులు మూసివేయడం పౌల్ట్రీ పరిశ్రమపై భారీ ప్రభావం పడుతోంది. ప్రస్తుతం నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ ధర రూ.4.20కి పడిపోయింది. ఎగుమతులు నిలిచిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో గుడ్డు ధర రూ.3.30కి కూడా పడిపోయింది.

## బేర్ గుప్పిట్లో దలాల్ స్ట్రీట్



ఇరాన్ యుద్ధ మేఘాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూస్తున్నాయి. గడిచిన మూడు ట్రేడింగ్ సెషన్లలోనే ఇన్వెస్టర్లు ఏకంగా రూ. 21.29 లక్షల కోట్ల సంపదను కోల్పోవడం మార్కెట్ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.
మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త సరఫరా గొలుసుపై ప్రభావం చూపుతాయన్న భయంతో మదుపర్లు తమ షేర్లను విక్రయించడానికి మొగ్గు చూపుతున్నారు. గత శనివారం యుద్ధం మొదలైనప్పటికీ, మధ్యలో ఆదివారం మరియు మంగళవారం హోలీ పండగ సందర్భంగా మార్కెట్లకు సెలవులు రావడం ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చింది. ఒకవేళ ఆ రోజుల్లో కూడా ట్రేడింగ్ జరిగి ఉంటే నష్టాల తీవ్రత ఇంకా భయంకరంగా ఉండేదని విశ్లేషకులు భావిస్తున్నారు. విరామం లభించినప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు అనుకూలంగా లేకపోవడంతో మార్కెట్ సెంటిమెంట్ పూర్తిగా దెబ్బతింది. యుద్ధం ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించకపోవడం, ఎగుమతులు మరియు దిగుమతులపై ఆంక్షలు కఠినతరం కావడం మరో ప్రధాన ఆందోళనగా మారింది. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండటంతో ద్రవ్యోల్బణం భయాలు పెరిగిపోయాయి. ఈ అనిశ్చితి వల్ల విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు, ఇది దేశీయ మార్కెట్లపై అదనపు ఒత్తిడిని పెంచుతోంది. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, రాబోయే సెషన్లలో కూడా 'బేర్' హవా కొనసాగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొనుగోలుదారులు వెనకడుగు వేస్తుండటంతో సూచీలు మరింత దిగువకు పడిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచి తూచి అడుగులు వేయాలని, మార్కెట్ స్థిరపడే వరకు వేచి చూడటం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

## అమెజాన్‌లో మరోసారి లేఆఫ్స్ ప్రక్రియ




ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి లేఆఫ్స్ ప్రక్రియ చేపట్టింది. ఈ ఏడాది జనవరిలో 16 వేలకు పైగా ఉద్యోగులను తొలగించిన కంపెనీ, తాజాగా రోబోటిక్స్ యూనిట్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ఇంటికి సాగనంపింది.దాదాపు 100 మంది వైట్‌కాలర్ ఉద్యోగులపై దీని ప్రభావం ఉండొచ్చని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. తాజా తొలగింపులు కంపెనీకి చెందిన వేర్‌హౌస్ నెట్‌వర్క్‌లో ఉపయోగించే వేర్‌హౌస్ రోబోట్లు, ఆటోమేషన్ సిస్టమ్‌లను రూపొందించే టీమ్స్‌లోని ఉద్యోగులపై వేటు పడింది. వీరు వేర్‌హౌస్‌లో పనులను ఆటోమేట్ చేసే రోబోలను డిజైన్ చేస్తారు. గతేడాది కంపెనీ వేర్‌హౌస్ ఉద్యోగులకు సహాయంగా బ్లూజే రోబోటిక్ విభాగాన్ని లాంచ్ చేసింది. కానీ, ఈ ప్రక్రియకు ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అమెజాన్ వీటి తయారీని ఆపేసింది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి ఈ విభాగంలో సమీక్ష చేపడతామని కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. కానీ, ప్రస్తుతం ఎంతమందిని తొలగించిందనే విషయంపై అమెజాన్ స్పష్టత ఇవ్వలేదు. కాగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగం అత్యంత వేగంగా పెరగడంతో అమెజాన్ గతేడాది ఆఖర్లో 14 వేల మందిని, ఈ ఏడాది ప్రారంభంలో మరో 16 వేల మందిని తొలగించిన సంగతి తెలిసిందే.

## పడిపోయిన బియ్యం ధరలు..



గత 72 గంటల్లోనే బాస్మతీ బియ్యం ధరలు దేశీయ మార్కెట్లో 7-10 శాతం మేర పడిపోవడంతో ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎగుమతి రవాణా ఖర్చులు 20 శాతం పెరగడమే కాకుండా నౌకల ఇంధన ధర టన్నుకు 520 నుండి 580 డాలర్లకు చేరడం, యుద్ధ రిస్క్ కారణంగా ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారమవ్వడంతో ఎగుమతిదారుల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైంది. నౌకలు రద్దయినప్పుడు లేదా సరుకు నిలిచిపోయినప్పుడు పోర్టుల్లో వసూలు చేసే స్టోరేజ్, డెమరేజ్ ఛార్జీలను వెంటనే మాఫీ చేయాలని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ (ఐఆర్ఇఎఫ్) కేంద్రాన్ని కోరింది. అదే విధంగా కోవిడ్ సమయంలో ఇచ్చిన విధంగానే వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, బ్యాంకింగ్ వెసులుబాటు కల్పించాలని డిమాండ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వేల కోట్ల రూపాయల విదేశీ వాణిజ్యం దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# క్రెడిట్ స్కోర్ లేకుంటే.. బ్యాంకులు హోమ్ లోన్ ఇస్తాయా

సొంతింటి కల నెరవేర్చుకోవాలని ప్రతి ఒక్కరూ ఆశపడతారు. అయితే, ప్రస్తుత రోజుల్లో ఇల్లు నిర్మించాలన్నా, కట్టిన ఇల్లు కొనుగోలు చేయాలన్నా లక్షల నుంచి కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.దీంతో తప్పనిసరిగా బ్యాంకులో లోన్ తీసుకోవాల్సి వస్తోంది. అయితే, బ్యాంకుకు వెళ్లినప్పుడు చాలా మందికి ఎదురయ్యే సమస్య క్రెడిట్ స్కోర్. అసలు గంతలో ఎప్పుడూ లోన్ తీసుకోని వారికి క్రెడిట్ స్కోర్ అనేది ఉండదు. మరి అటువంటి వారికి బ్యాంకులు లోన్ ఇవ్వవా? కేవలం సిబిల్ స్కోర్ లేదన్న కారణంతో అప్లికేషన్ తిరస్కరించవచ్చా? దీనిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు ఏం చెబుతున్నాయి? అనే వివరాలు తెలుసుకుందాం. చాలా మంది క్రెడిట్ స్కోర్ లేకపోతే బ్యాంకులో లోన్ రాదని భావిస్తుంటారు. అయితే, ఇది ముమ్మాటికీ అపోహే. వాస్తవానికి మొదటి సారి లోన్ తీసుకునే వారిని న్యూ టూ క్రెడిట్ (ఎన్టీసీ) కేటగిరీగా పరిగణిస్తారు. వీరు క్రెడిట్ రిపోర్టులో స్కోర్ సున్నా లేదా మైనస్ వన్ అని కనిపిస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. ఏ బ్యాంకు కూడా కేవలం క్రెడిట్ హిస్టరీ లేదన్న కారణంతో లోన్ అప్లికేషన్ తిరస్కరించకూడదు. 2025-26 నాటి తాజా బ్యాంకింగ్ రూల్స్ ప్రకారం మొదటిసారి లోన్ కావాలని కోరేవారికి ఫైనాన్స్ ఇన్‌క్లూషన్‌లో భాగస్వామ్యం కల్పించాలని ప్రభుత్వం, ఆర్‌బీఐ బ్యాంకులకు సూచించాయి. క్రెడిట్ స్కోర్ లేని సమయంలో బ్యాంకులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మీ ఆర్థిక స్తోమతను అంచనా వేస్తాయి. రుణ గ్రహీత నెలవారీ శాలరీ స్లిప్పులు, బ్యాంక్ స్టేట్ మెంట్స్, కనీసం రెండేళ్ల ఆదాయపు పన్ను రిటర్నులు పరిగణనలోకి తీసుకుంటాయి. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం లేదా




వ్యాపారంలో ఎంత కాలం నుంచి ఉన్నారు, కంపెనీకి ఉన్న గుర్తింపు ఏమిటి, అనేవి లెక్కలోకి తీసుకుంటారు. 2026 నాటి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం రూ.30 లక్షల లోపు హోమ్ లోన్లకు ఆస్తి విలువలో 90 శాతం వరకు లోన్ పొందే అవకాశం ఉంటుంది. ఆస్తి పత్రాలు క్లియర్ గా ఉంటే బ్యాంకులు ఈజీగానే లోన్ ఇస్తాయి. హోమ్ లోన్ ఈజీగా రావాలంటే కో అప్లికెంట్ సమర్థవంతంగా పని చేస్తుంది. మీ భార్య లేదా తల్లిదండ్రుల్లో ఎవరికైనా మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే వారిని కో అప్లికెంట్ గా చేర్చుకోవడం ద్వారా లోన్ త్వరగా వస్తుంది. మరోవైపు కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు క్రెడిట్ స్కోర్ లేని వారికి ప్రత్యేక పథకాల కింద రుణాలు ఇస్తాయి. అయితే వీటిల్లో వడ్డీ రేట్లు బ్యాంకుల కంటే ఎక్కువగా ఉంటాయి. అలాగే మీరు కొనే ఇంటి ధరలో ఎక్కువ శాతం అంటే దాదాపు 30 శాతం వరకు మీరు డౌన్ పేమెంట్ చెల్లిస్తే బ్యాంకులు రిస్క్ తక్కువగా భావించి మిగితా డబ్బులను లోన్ గా ఇస్తాయి.

# ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు:





మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల మధ్య ఇంధన భద్రతకు సంబంధించి ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో తగినంత ముడి చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయి. దేశంలో ఇంధన కొరత విషయంలో ఆందోళనలకు తెర దించుతూ పెట్రోల్, డీజిల్ గురించి ఎలాంటి నిబంధనలు విధించడంలేదని, దేశంలో కావాల్సిన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవు కాబట్టి, ప్రజలు, పరిశ్రమలకు ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రత గురించి ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతున్నాం, నిల్వలు రోజూ భర్తీ అవుతున్నాయి. ప్రధానంగా ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ, ముడి చమురు సరఫరాకు ఎలాంటి సమస్యా లేదు. ప్రాధాన్యతా రంగాలకు గ్యాస్ సరఫరా నిరంతరం అందించడానికి గెయిల్ అవసరమైతే ఫోర్స్ మెజ్యూర్ ప్రకటించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నిబంధన కింద అనూహ్య పరిస్థితులు ఎదురైతే ఒప్పందాన్ని పాజ్ చేయవచ్చు. భారత్‌కు పంపించాల్సిన ఎల్ఎన్‌జీ విషయంలో ఖతార్ ఇదే విధానాన్ని అమలు చేసింది. ప్రస్తుతం మనకు ఖతార్ రోజుకు 60 మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు(ఎంఎస్‌సీఎండీ) గ్యాస్‌ను సరఫరా చేస్తోంది. అలాగే, ప్రపంచ అవసరాల్లో 20 శాతం మేర సరఫరా చేస్తోంది. అయితే, భారత్‌కు మొత్తం 195 ఎంఎస్‌సీఎండీ) దిగుమతులు అవసరం. కాబట్టి, మనదేశానికి కావాల్సిన గ్యాస్ కోసం ఇతర మార్కెట్లనూ అన్వేషిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల మధ్య భారత్ ప్రత్యామ్నాయ వనరులపైనా దృష్టి సారిస్తోంది. ఇప్పటికే కెనడా, ఆస్ట్రేలియాలు గ్యాస్ సరఫరాకు అంగీకరించాయి. కొత్తగా జరిగిన ఒప్పందాల కింద యూఏఈ, అమెరికా నుంచి కూడా సమీకరణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ ఒక దేశంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి లేదు. అంతర్జాతీయంగా ఇబ్బందులు తలెత్తకుండా పలు కంపెనీలతో చర్చలు జరుగుతున్నాయి. యుద్ధం కారణంగా పెరుగుతున్న నౌకల బీమా సౌకర్యాలపైనా అమెరికాతో చర్చలు జరుపుతున్నాయి. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నౌకలకు తక్కువ ధరకు బీమా కల్పించనున్నట్లు స్పష్టం చేశారు.

## ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్‌ను తానే ఆమోదించాలన్న అమెరికా అధ్యక్షుడు



ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్‌ను తానే స్వయంగా ఆమోదించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి దాడుల్లో ఇరాన్ అగ్రనేత అయాతుల్లా అలీ ఖమేనీ టెహ్రాన్‌లో మరణించిన నేపథ్యంలో,ఆయన వారసుడి ఎంపికపై ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. యాక్సియోస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ ఖమేనీ కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా నియమించడాన్ని తాను అంగీకరించనని స్పష్టం చేశారు. "ఇరాన్‌కు శాంతి, సామరస్యాన్ని తీసుకొచ్చే వ్యక్తి కావాలి. ఖమేనీ విధానాలనే కొనసాగించే వ్యక్తి వస్తే, మరో ఐదేళ్లలో మళ్లీ యుద్ధం చేయాల్సి వస్తుంది. ఖమేనీ కుమారుడు ఒక పనికిరాని వ్యక్తి. వెనిజులాలో డెల్సీ రోడ్రిగ్జ్‌ను మధ్యంతర అధ్యక్షురాలిగా నియమించిన తరహాలోనే, ఇక్కడ కూడా నేను కచ్చితంగా జోక్యం చేసుకుంటాను" అని ట్రంప్ అన్నారు.మొజ్తబా ఖమేనీ, తన తండ్రి తర్వాత సుప్రీం లీడర్ పదవికి ప్రధాన అభ్యర్థిగా ప్రచారంలో ఉన్నారు. అయితే, వారసత్వంగా ఈ పదవిని చేపట్టడాన్ని 2024లోనే అలీ ఖమేనీ వ్యతిరేకించారు. బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ కథనం ప్రకారం, మొజ్తబా ఖొమైనీకి 100 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్నట్లు అంచనా. కాగా, ప్రభుత్వంలో ఎలాంటి పదవిలో లేకపోయినా తన తండ్రి కార్యాలయంలో పనిచేస్తూ ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ 2019లోనే ట్రంప్ ప్రభుత్వం మొజ్తబాపై ఆంక్షలు విధించింది.మరోవైపు ఇరాన్‌లో అధికార మార్పు తమ లక్ష్యం కాదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టం చేశారు. ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళాన్ని ధ్వంసం చేయడం, అణ్వాయుధాలు లేకుండా చూడటమే తమ ఆపరేషన్ లక్ష్యమని ఆయన తెలిపారు.ఇదే సమయంలో ఇరాన్ చివరి చక్రవర్తి కుమారుడైన రెజా పహ్లవి తాను తాత్కాలిక నేతగా తిరిగి వస్తానని, ఆ తర్వాత ఇరాన్‌ను లౌకిక ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దేందుకు కొత్త రాజ్యాంగం రూపొందించాలని ప్రతిపాదించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ కింద ఏ కొత్త నాయకుడు వచ్చినా చట్టబద్ధత ఉండదని ఆయన పేర్కొన్నారు. ఖమేనీ మరణంతో ఇరాన్ నాయకత్వంపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ వ్యాఖ్యలతో మరింత తీవ్రరూపం దాల్చింది.

## అనిల్ అంబానీ రిలయన్స్ పవర్‌పై ఈడీ దాడులు



ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ కి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అనిల్ అంబానీ (గ్రూప్ ) కంపెనీ రిలయన్స్ పవర్‌కు సంబంధించి ముంబయి, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా 15 బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా అనిల్ ఫిబ్రవరి 27న ఈడీ విచారణకు హాజరుకావాల్సిఉంది. అయితే ఆయన గైర్హాజరైన నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు రూ.వేల కోట్ల విలువైన బ్యాంకు రుణ మోసానికి పాల్పడ్డాయనే ఆరోపణలపై ఆయనపై ఈడీ కేసు నమోదైంది. వీటి మొత్తం విలువ రూ.40వేల కోట్లుగా పేర్కొంది.

### ఒకే ఒక్క స్ట్రైక్‌తో.. అగ్రరాజ్యానికి పది వేల కోట్లు నష్టం?

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తోంది. ఇజ్రాయెల్, అమెరికా అధునాతన బాంబర్లు, క్షిపణులు, స్టెల్త్ ఫైటర్లను ప్రయోగిస్తూ శత్రువును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.అయితే ఇరాన్ సైతం తగ్గడం లేదు. తమ సుప్రీం పాలకుడు మరణించినప్పటికీ, తన దగ్గర ఆయుధ సంపత్తి తక్కువగా ఉన్నప్పటికీ, టెహ్రాన్ వ్యూహాత్మక పోరాటం చేస్తోంది. చిన్న ఆయుధాలతోనే అమెరికా, దాని మిత్ర పక్షాలకు చెందిన అత్యంత విలువైన ఆస్తులపై దాడులు చేస్తూ.. వాటికి ఎక్కువ నష్టం జరిగేలా ప్లాన్ చేస్తోంది. తక్కువ ఖర్చుతో రూపొం దించిన షహీద్ డ్రోన్లతో దాడులు చేస్తున్న ఇరాన్.. శత్రువు ఆయుధ నిల్వలు తరిగిపోయేలా యుద్ధతంత్రం నడుపుతోంది.

# పెన్ సత్తా ఎడిటోరియల్

## నిజం నిప్పులాంటిది.. నివేదికలే సాక్ష్యం!

కలియుగ వైకుంఠంగా వాసికెక్కిన తిరుమల పుణ్య క్షేత్రంలో గత ఐదేళ్ల పాలనలో జరిగిన ఘోర అపచారం కోట్లాది మంది హిందువుల గుండెల్లో మంటలు రేపింది. శ్రీవారి ప్రసాదం అంటే కేవలం తినే పదార్థం కాదు, అది భక్తుల నమ్మకం, పరమ పవిత్రం. అటువంటి ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ల్యాబ్ రిపోర్టుల ద్వారా తేలడం నాగరిక సమాజం తలదించుకోవాల్సిన విషయం. తిరుమలలో జరిగిన ఈ మహా పాపంపై పశ్చాత్తాపం చెందాల్సింది పోయి, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు చేస్తున్న బుకాయింపులు భక్తుల మనోభావాలను మరింత గాయ పరుస్తున్నాయి. భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ, తప్పు చేసి కూడా సమర్థించుకోవడం అనేది మరింత దారుణం. వైసీపీ నాయకుల బుకాయింపులు చెల్లవు.. వారు చేసింది మహాప రాధం. కల్తీ లడ్డు అనే ఆరోపణలు వచ్చినప్పుడు మొదటగా సంబంధిత అధికారులు పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షలకు పంపారు. నెయ్యి నాణ్యత ఏమిటి? ఉపయోగించిన పదార్థాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? అన్న విషయాలు ల్యాబ్ పరీక్షల ద్వారా నిర్ధారించబడ్డాయి. ఈ పరీక్షల నివేదికలు స్పష్టంగా చెబు తున్న విషయం ఏమిటంటే అభిప్రాయాలు కాదు, నివేదికలే నిజాలకు అద్దం పడుతున్నాయి..

గుజరాత్‌లోని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) ఇచ్చిన నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు లార్డ్, చేప నూనె ఉన్నాయని శాస్త్రీయంగా నిరూపితమైంది. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీ సృష్టించిన రిపోర్ట్ కాదు.. భక్తులు, పోటు కార్మికులు చేసిన ఫిర్యాదుల మేరకు టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యి ట్యాంకర్ల నుంచి 2024 జులై 16, 23 తేదీల్లో నమూనాలు తీసి సీల్డ్ కవర్లో ఎన్డీబీ–సీఏఎల్ఎఫ్ ల్యాబ్‌కి పంపగా, టీటీడీకి సరఫరా చేసే నెయ్యిలో వనస్పతి, జంతు కొవ్వుతో కల్తీ చేసినట్లు ల్యాబ్ నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగానే కేసు నమోదు చేసి సిట్ విచారణకు ఆదేశించింది కూటమి ప్రభుత్వం. పామోలిన్, ఇతర రసాయనాలతో తయారు చేసిన 60 లక్షల కిలోల నెయ్యి అనే పదార్థాన్ని డెయిరీలు సరఫరా చేశాయని.. దానితోనే 20 కోట్ల లడ్డూలు తయారు చేసినట్లు, అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న కల్తీ నెయ్యి సరఫరాదారుల్ని బెదిరించి వసూళ్ల కు పాల్పడినట్లు కూడా సిట్ విచారణలో వెల్లడైంది. కానీ సాక్ష్యాలు కళ్లముందు కనిపిస్తున్నా, వైసీపీ నాయకులు ఇది డైవర్షన్ పాలిటిక్స్ అనడం బాధ్యతా రాహిత్యం. చేసిన తప్పును ఒప్పుకోలేక, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి దేవుడిపైనే నిందలు వేయడం ఎంతవరకు సమంజసం? దీనిని రాజకీయ కోణంలో చూస్తూ తప్పించు కోవాలని చూస్తున్నారు.. కానీ ఇది రాజకీయాలకు అతీతమైన అంశం. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి, తన హయాంలో జరిగిన ఈ ఘోర అపచారానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.

కల్తీ నెయ్యి వెనుక కుట్రలు, నివేదికలు వెనుక ఉన్న భయంకరమైన నిజాలు నెయ్యి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చేలా నిబంధనలు సడలిస్తూ కొనుగోలు కమిటీ సిఫారసు చేసింది. పామోలిన్, పామ్ కెర్నల్ ఆయిల్, బీటా కెరోటిన్, ఫ్లేవరింగ్ ఏజెంట్ల వంటి ఇతర రసాయనాలు ఉపయోగించి నెయ్యిని పోలి ఉండే రసాయనం తయారు చేసారని, ఇది నేరపూరిత కుట్రగా సిట్ తేల్చింది. శాస్త్రీయ నివేదికలు కల్తీ లడ్డు పాపాన్ని సాక్ష్యాలతో సహా బయట పెట్టాయి. వైసీపీ వారు చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఆధునిక సాంకేతికత, ల్యాబ్ నివేది కల ముందు అబద్ధాలు నిలవ లేవు.. అపవిత్ర పాలనలో అపచారాలు ఎన్నో, వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే తిరుమల బోర్డు టీటీడీ నియామకాల్లో రాజకీయ జోక్యం మితిమీరిపోయింది. ధార్మిక చింతన లేని వ్యక్తులకు పగ్గాలు అప్పగించడం వల్లనే ఈ రోజు ఇలాంటి దుస్థితి దాపురించింది. నెయ్యి కొనుగోలు ప్రక్రియలో నాణ్యత కంటే కమీషన్లకే ప్రాధాన్యత ఇచ్చారన్నది బహిరంగ రహస్యం. గత ప్రభుత్వం అనుసరించిన రివర్స్ టెండరింగ్ విధానం, తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేస్తామన్న కంపెనీలను ప్రోత్సహించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి? కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది హిందువుల మతాచారాలను భ్రష్టు పట్టించిన ఈ చర్యను కేవలం పొరపాటుగా చూడలేం, ఇది ఒక వ్యవస్థీకృత నేరం అని చెప్పాలి. ఈ మహా పాపానికి కారకులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించబడాలి. అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి సాహసాలు ఎవరూ చేయలేరు.. నివేదికల రూపంలో బయటపడిన ఈ నిజాలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలి.

# కాళ్లు, చేతులు తిమ్మిర్లు పడుతున్నాయా?



చాలా మందికి తరచుగా చేతులు, కాళ్ళు తిమ్మిరిగా అనిపిస్తాయి. దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తారు.. కానీ, అలా చేయడం తెలివైన పని కాదంటున్నారు వైద్య నిపుణులు.. ఎందుకంటే ఇది వివిధ కారణాల వల్ల సంభవించవచ్చు. ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడం, ఒక కాలు మీద నిలబడటం, చేతులను ఒకే స్థితిలో ఉంచినప్పుడు.. లేదా తప్పుడు స్థితిలో నిద్రపోవడం వల్ల తిమ్మిర్లు వస్తాయి.. చాలా మందికి తరచుగా చేతులు, కాళ్ళు తిమ్మిరిగా అనిపిస్తాయి. దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తారు.. కానీ, అలా చేయడం తెలివైన పని కాదంటున్నారు వైద్య నిపుణులు.. ఎందుకంటే ఇది వివిధ కారణాల వల్ల సంభవించవచ్చు. ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడం, ఒక కాలు మీద నిలబడటం, చేతులను ఒకే స్థితిలో ఉంచినప్పుడు.. లేదా తప్పుడు స్థితిలో నిద్రపోవడం వల్ల తిమ్మిర్లు వస్తాయి.. ముఖ్యంగా నరాలపై ఒత్తిడి పెరగడం వల్ల తిమ్మిర్లు వస్తాయి. ఒకే పొజిషన్‌లో ఎక్కువసేపు ఉండటం వల్ల.. అది నాడులపై, రక్త ప్రసరణపై ఒత్తిడిని పెంచి చేతులు, కాళ్లు మొద్దు బారడం అంటే.. తిమ్మిరి పడతాయి.. అయితే.. మొబైల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌ను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల కూడా నరాలపై ఒత్తిడి పెరుగుతుంది. విటమిన్ బి12 లోపం, మధుమేహం, థైరాయిడ్ సమస్యలు, రక్త ప్రసరణ సమస్యలు కూడా తిమ్మిరికి కారణమవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అదనంగా, మెడ లేదా వీపులోని నరాల సంపీడనం చేతులు ? కాళ్ళలో జలదరింపు, తిమ్మిరికి కారణమవుతుంది. కొన్నిసార్లు, ఒత్తిడి ? ఆందోళన కూడా నరాలను ప్రభావితం చేస్తాయి. ఈ సమస్య పదేపదే సంభవిస్తే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, దానిని తేలికగా తీసుకోకూడదు. అందువల్ల, చేతులు ? కాళ్ళలో తిమ్మిరి ఎప్పుడు సాధారణమో.. అది నరాల సమస్యకు సంకేతంగా ఎప్పుడు ఉంటుందో అర్థం చేసుకోవడం ముఖ్యం. కొద్దిసేపు ఒత్తిడి కారణంగా చేతులు లేదా కాళ్ళు తిమ్మిరి చెంది, ఆ తర్వాత భంగిమ మార్చడంతో తగ్గిపోతే, అది సాధారణమైనదిగా పరిగణించబడు తుంది. కూర్చోవడం, నిద్రపోవడం లేదా ఎక్కువసేపు తప్పు స్థితిలో ఉండటం వల్ల నరాల మీద తాత్కాలిక ఒత్తిడి ఏర్పడుతుంది.. ఇది జలదరింపుకు కారణమవుతుంది. అయితే, తిమ్మిరి ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా పదేపదే సంభవిస్తే, ఎక్కువసేపు కొనసాగితే, లేదా నొప్పి, మంట లేదా బలహీనతతో పాటు ఉంటే, అది నరాల సమస్యకు సంకేతం కావచ్చు.మీరు నడుస్తున్నప్పుడు అస్థిరతను అనుభవిస్తే లేదా నిటారుగా నిలబడటానికి ఇబ్బందిగా అనిపిస్తే, దానిని విస్మరించకూడదు. మధుమేహం వల్ల నరాల దెబ్బతినడం వల్ల చేతులు ? కాళ్ళలో తిమ్మిరి వస్తుంది. వెన్నెముక నరాల కుదింపు కూడా ఈ పరిస్థితికి కారణమవుతుంది. మీరు శరీరంలోని ఒక భాగంలో అకస్మాత్తుగా తిమ్మిరిని అనుభవిస్తే, మాట్లాడటం లేదా నడవడంలో ఇబ్బందిగా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. నిరంతర ? తీవ్రమవు తున్న తిమ్మిరికి తీవ్రమైన కారణాలు ఉండవచ్చు. మధుమేహం వల్ల నరాల దెబ్బతినడం, తీవ్రమైన విటమిన్ బి12 లోపం, వెన్నెముక నరాల సంపీడనం ప్రమాదకరం కావచ్చు. ఆకస్మిక తిమ్మిరి, బలహీనత లేదా ముఖం ఒక వైపు వాలిపోవడం స్ట్రోక్‌ను సూచి స్తుంది. ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణ మూల్యాంకనం, చికిత్స అవసరం. నిర్లక్ష్యం వల్ల పరిస్థితి మరింత దిగజారిపోతుంది.


# వాటర్ హీటర్.. ఎక్కువగా వాడుతున్నారా?



గీజర్లకు బదులుగా సాధారణ వాటర్ హీటర్లతో నీటిని అతిగా వేడి చేసి స్నానం చేయడం చర్మ, ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. అధిక వేడి చర్మంపై తేమ పొరను దెబ్బతీసి పొడిబారడం, దురద కలిగిస్తుంది. నాణ్యత లేని పరికరాలతో లోహ కణాలు నీటిలో చేరి అలర్జీలు రావచ్చు. ఇళ్లలో గీజర్‌కు బదులుగా సాధారణ వాటర్ హీటర్‌తో నీటిని వేడి చేసి స్నానం చేసే అలవాటు కొందరిలో పెరుగుతోంది. అయితే నీటిని అతిగా వేడి చేయడం లేదా పరికరాలను సరిగా ఉపయోగించకపోవడం వల్ల ఆరోగ్య, చర్మ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నా రు. నీరు చాలా ఎక్కువ ఉష్ణోగ్రతకు చేరితే చర్మంపై ఉన్న సహజ తేమ పొర దెబ్బతింటుంది. దీని వల్ల చర్మం పొడిబారడం, దురద, ఎర్రబారడం వంటి సమస్యలు కనిపించవచ్చు. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు, పిల్లలు, వృద్ధులు అధిక వేడి నీటితో స్నానం చేస్తే చర్మ రక్షణ పొర త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు స్వల్ప కాలిన గాయాలు కూడా ఏర్పడవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇంకా

ఒక ముఖ్యమైన అంశం నీటి నాణ్యత. కొంతమంది ఉపయోగించే ఇమర్షన్ రాడ్లు లేదా తక్కువ నాణ్యత గల వాటర్ హీటర్లు నీటిలో లోహ కణాలు లేదా మలినాలు కలిసే ప్రమాదాన్ని పెంచుతాయి. అటువంటి నీటితో తరచుగా స్నానం చేస్తే చర్మ అలర్జీలు, రాష్‌లు వచ్చే అవకాశాన్ని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే సరైన ఇన్సులేషన్ లేకుండా ఉన్న పరికరాలు విద్యుత్ షాక్ ప్రమాదాన్ని కూడా పెంచుతాయి. అయితే సరైన ఉష్ణోగ్రతలో, నాణ్యమైన పరికరంతో నీటిని వేడి చేసి ఉపయోగిస్తే పెద్ద ఆరోగ్య ప్రమాదాలు ఉండవని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. నీరు మితమైన వేడిగా సుమారు 37 నుంచి 40 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. స్నానం తర్వాత మాయిశ్చరైజర్ వాడటం ద్వారా చర్మ పొడిబారడం తగ్గించుకోవచ్చు. మొత్తంగా గీజర్ కాని వాటర్ హీటర్ కాని పరికరం ఏదైనా సరే, నీటి ఉష్ణోగ్రత నియంత్రణ, పరికరం నాణ్యత, భద్రతా జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్య సమస్యలను చాలా వరకు నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# కడుపులో గ్యాస్ సమస్యకు విరుగుడు!



ఉదయం వేళల్లో చాలా మందికి గ్యాస్ సమస్య ఉంటుంది. సాధారణం చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నప్పటికీ పెద్దగా పట్టించుకోరు. కడుపులో గ్యాస్ నిరంతరం భారంగా అనిపించేలా చేస్తుంది. కొందరికి ఈ సమస్య రోజంతా ఉంటుంది. దీంతో ఈ సమస్య నయం చేయడానికి చాలా మంది మందులు తీసుకుంటారు. కానీ కొన్ని ఇంటి నివారణలను అనుసరించడం ద్వారా కూడా వెంటనే ఉపశమనం పొందవచ్చు. గోరువెచ్చని నీళ్లు– నిమ్మరసం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు 'మేల్కొలుపు' లాంటిది. ఇందులో సగం నిమ్మకాయ పిండి ఈ నీటిని తాగడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపించవచ్చు. ఇది ఆమ్లతను తగ్గిస్తుంది. అల్లం టీ.. అల్లంలో జింజెరాల్

ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఒక చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమలవచ్చు లేదా నీటిలో మరిగించిన అల్లం టీ తాగవచ్చు. ఇది కడుపు కండరాలను సడలిస్తుంది. వాము – నల్ల ఉప్పు.. ఇది గ్యాస్ కు అత్యంత పురాతనమైన, అత్యంత ప్రభావవంతమైన నివారణ. వాములో ఉండే 'థైమోల్' జీర్ణ రసాలను సక్రియం చేస్తుంది. ఇందు కోసం అర టీస్పూన్ వాము, చిటికెడు ఉప్పును గోరువెచ్చని నీటితో కలిపి తాగాలి.జీలకర్ర నీళ్లు.. జీలకర్ర లాలాజల గ్రంథులను ఉత్తేజపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందు కోసం ఒక చెంచా జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మరిగించి, వడకట్టి టీ లాగా వేడిగా తాగాలి. ఇంగువ నీళ్లు.. గ్యాస్ కారణంగా కడుపు నొప్పితో బాధపడుతుంటే ఇలాంటి వారికి ఇంగువ దివ్యౌషధం. గోరువెచ్చని నీటిలో చిటికెడు ఇంగువ కలిపి తాగాలి లేదా ఇంగువ పేస్ట్ లా చేసి నాభి చుట్టూ అప్లై చేయాలి. ఇది చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది.

# కల్తీ పాలను ఇంట్లోనే ఇలానే గుర్తించండి.!



మీ ఆరోగ్యం కోసం కల్తీ పాలను ఇంట్లోనే సులభంగా గుర్తించండి. పాలలో నీరు, పిండి, సర్ఫ్ లేదా గంజి పౌడర్ లాంటివి కలిపారో లేదో నేచురల్ చిట్కాలతో తెలుసుకోవచ్చు. ఈ చిట్కాలతో మీ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. మనం నిత్యం ఉపయోగించే వాటిల్లో పాలు ఒకటి. కానీ, ఇటీవల కాలంలో పాలలో కల్తీ పెరిగిపోవడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితిలో, మనం కొనే పాలు స్వచ్ఛమైనవో కావో ఇంట్లోనే గుర్తించడం చాలా అవసరం. నీటి కల్తీ: ఒక పలకను ఏటవాలుగా ఉంచి, దానిపై పాలచుక్కను జారవిడిస్తే.. పాలు నెమ్మదిగా, తెల్లని గీతతో కిందకు జారితే స్వచ్ఛమైనవి. అలా కాకుండా, అస్పష్టంగా, చాలా వేగంగా జారితే పాలలో నీరు కలిసినట్లు అర్థం చేసుకోవాలి.పిండి లేదా స్టార్చ్ కల్తీ: కొద్దిపాటి పాలలో అయోడిన్ ద్రావణం ఒకటి లేదా రెండు చుక్కలు వేయండి. పాలు నీలి రంగులోకి మారితే, అందులో పిండి లేదా స్టార్చ్ కలిపారని అర్థం. పాలు తమ సాధారణ తెలుపు రంగులోనే ఉంటే, కల్తీ లేనట్లు.సర్ఫ్, సబ్బు లేదా నూనెల కల్తీ: పాలను మరిగించినప్పుడు పసుపు రంగులోకి మారితే, అందులో సర్ఫ్, సబ్బు లేదా ఇతర నూనె పదార్థాలు కలిసినట్లు సూచిస్తుంది. స్వచ్ఛమైన పాలు మరిగించినప్పుడు రంగు మారవు. గంజి పౌడర్ కల్తీ: 5 మిల్లీలీటర్ల పాలలో 2 స్పూన్ల ఉప్పు కలపండి. ఈ మిశ్రమం నీలి రంగులోకి మారితే, పాలలో గంజి పౌడర్ కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిట్కాలు మీ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో సహాయపడతాయి. అయితే, ఇది కేవలం అవగాహన కోసమే అని గుర్తుంచుకోవాలి. ఆరోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం.

# ఫైనల్ మ్యాచ్‌లో వ్యూహం మారాలి.. భిన్నంగా ఆడాలి



టీ20 ప్రపంచకప్‌లో తుది సమరానికి ఇంకొక్క రోజే సమయం ఉంది. ఆదివారం న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది టీమ్ఇండియా. అయితే మన జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ అయినా.. ఇప్పుడు సొంతగడ్డపై ఆడుతున్నా.. ప్రత్యర్థికి ఇప్పటిదాకా ఏ ఫార్మాట్లోనూ ప్రపంచకప్ గెలిచిన చరిత్రే లేకపోయినా.. భారత్ కప్పు నెగ్గుతుందని ధీమాగా చెప్పలేని పరిస్థితి! అందుక్కారణం.. ఇప్పటిదాకా టోర్నీలో జట్టు ప్రదర్శన సాధికారికంగా లేకపోవడం, కొన్ని బలహీనతలు స్పష్టంగా కనిపిస్తుండడం. టీమ్ఇండియా పడుతూ లేస్తూ ఫైనల్‌కైతే వచ్చేసింది కానీ.. కప్పు దక్కాలంటే మాత్రం తుది పోరులో భిన్నమైన ఆట ఆడాలి, వ్యూహాలు మారాలి.

సొంతగడ్డపై భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత జట్టు.. అంచనాలకు తగ్గట్లే ఫైనల్‌కు చేరుకుంది. ఇది సంతోషాన్నిచ్చే విషయమే కానీ.. టోర్నీలో భారత్ ఇప్పటిదాకా సిసలైన ఛాంపియన్‌లా ఆడలేదన్నది వాస్తవం. అయితే ఛాంపియన్‌లాగే ఆడిన దక్షిణాఫ్రికా.. సెమీస్‌లో చిత్తుగా ఓడిన నేపథ్యంలో ఆట ఎలా సాగినా, గెలుపే ముఖ్యం. అలాగే ఫైనల్లోనూ భారత్ గెలిచి కప్పు పట్టేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ గత మ్యాచ్‌ల అనుభవాలను బట్టి చూస్తే.. భారత్ ఆటతీరుతో పాటు వ్యూహాలు మార్చక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. భారత్‌కు అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం బౌలింగే. జస్‌ప్రీత్ బుమ్రాను మినహాయిస్తే నమ్మదగ్గ బౌలరే కనిపించడం లేదు. సెమీఫైనల్లో మరో ప్రత్యామ్నాయం కనిపించక.. భారత్ ఎంతో ఇబ్బంది పడింది. ఎవరికి బౌలింగ్ ఇచ్చినా కష్టమే అనిపించింది. బుమ్రా కాకుండా బౌలర్లందరూ ధారాళంగా పరుగులిచ్చేశారు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తేలిపోయారు. పేసర్లు అర్ష్‌దీప్, హార్దిక్ సైతం అంత ప్రభావవంతంగా బౌలింగ్ చేయలేదు. వీళ్లిద్దరి కోటా అయిపోవడంతో.. అక్షర్‌తో చివరి ఓవర్ వేయించలేక పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబెకు బంతి అప్పగించాడు కెప్టెన్. అతను తొలి మూడు బంతులు కట్టుదిట్టంగా వేయడంతో భారత్ బయటపడింది. కానీ తర్వాతి మూడు బంతులకు అతను సిక్సర్లు ఇచ్చేశాడు. ఆ షాట్లు తొలి మూడు బంతుల్లో పడి ఉంటే కథ వేరుగా ఉండేదే. దూబెను బౌలింగ్‌కు దించాల్సి రావడమే జట్టు దుస్థితికి నిదర్శనం. బౌలింగ్ ప్రత్యామ్నాయాలు అంతంతమాత్రంగా ఉండడం, సరైన ప్రణాళిక లేకపోవడం భారత్‌కు చేటు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. సూపర్–8 నుంచి వరుణ్ చక్రవర్తి వైఫల్యం జట్టుకు ఊహించని ఎదురు దెబ్బే. అతడి ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బ తిన్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కుల్‌దీప్‌ను ఫైనల్లో ఆడించే అవకాశాన్ని పరిశీలించాల్సిన అవసరం కనిపిస్తోంది. పిచ్ మరీ స్పిన్నర్లకు అనుకూలం అంటే.. వరుణ్, అక్షర్‌లకు తోడు కుల్‌దీప్‌ను కూడా ఆడించడమూ కలిసి రావచ్చు. రెండో స్పెషలిస్టు పేసర్ అర్ష్‌దీప్.. కొన్నిసార్లు అద్భుతమైన బంతులు సంధిస్తాడు, కొన్ని బంతులు పేలవంగా వేస్తాడు. సెమీస్ లాంటి కీలక మ్యాచ్‌లో వరుసబెట్టి వైడ్‌లు వేయడం అనూహ్యం. అర్ష్‌దీప్ కంటే సిరాజ్ మెరుగైన ప్రత్యామ్నాయమా అన్నది ఆలోచించాలి. ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో అమెరికాపై అతను భలేగా బౌలింగ్ చేశాడు. న్యూజిలాండ్ జట్టుకు తిరుగులేని బ్యాటింగ్ బలముంది. ముఖ్యంగా ఓపెనర్లు ఫిన్ అలెన్, టిమ్ సీఫర్ట్ సెమీస్ సహా ఈ టోర్నీలో ఎలా రెచ్చిపోయారో తెలిసిందే. ఇంకా ఫిలిప్స్, మిచెల్, రచిన్ లాంటి మేటి బ్యాటర్లు ఆ జట్టు సొంతం. పిచ్‌కు, ఆయా బ్యాటర్లకు తగ్గట్లుగా పకడ్బందీ వ్యూహాలతో సిద్ధం కాకపోతే కష్టం. వికెట్‌ను అనుసరించి, బ్యాటర్ల బలహీనతలను గుర్తించి బంతులేయడం.. ఫీల్డింగ్‌తోనూ ఉచ్చుబిగించడం చాలా అవసరం. అదనపు పరుగుల విషయంలోనూ జాగ్రత్త పడాలి. జట్టు కూర్పు విషయంలో నేర్పుగా వ్యవహరించడంతో పాటు ఇలా వ్యూహాత్మకంగా వ్యవహరించకపోతే కివీస్ బ్యాటర్లను ఆపడం కష్టమవుతుంది. బుమ్రాతో పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేయించాలన్న గావస్కర్ లాంటి దిగ్గజాల సలహా గురించి టీమ్ఇండియా ఆలోచించాలి. అందులోనూ అలెన్, సీఫర్ట్ లాంటి ప్రమాదకారులను ఆపడానికి ఇది మరింత అవసరం.

# అభిషేక్‌పై వేటు వేస్తారా?



బ్యాటింగ్ పరంగా భారత్‌కు పెద్ద తలనొప్పి.. అభిషేక్ శర్మనే. పసికూన జింబాబ్వేపై అర్ధశతకం (55)ను మినహాయిస్తే.. అతడి ప్రదర్శన పేలవం. మిగతా 6 మ్యాచ్‌ల్లో అతడి స్కోర్లు.. 0, 0, 0, 15, 10, 9. జట్టుకు అతి పెద్ద బలం అవుతాడనుకున్న బ్యాటర్.. ఇలా ఆడతాడని ఎవ్వరూ ఊహించి ఉండరు. ఆరంభంలోనే స్పిన్నర్‌ను దించి.. వేగం తగ్గించి, లెగ్ వికెట్ వైపు బంతిని స్పిన్ చేస్తూ అతణ్ని ప్రత్యర్థి జట్లు బుట్టలో వేస్తున్నాయి. బంతి బ్యాట్ మీదికి రాకపోవడంతో అతను సాధికారికంగా షాట్ ఆడలేకపోతున్నాడు. షాట్లు నియంత్రించుకోలేని అతను.. మిడ్ వికెట్, లాంగాన్ వైపు కొట్టి ఫీల్డర్‌కు దొరికిపోతున్నాడు. ప్రత్యర్థి జట్లు ఇలా వ్యూహాత్మకంగా తనను ఔట్ చేస్తున్నా.. అతను తప్పును సరిదిద్దుకోలేకపోతుండడం ఆశ్చర్యం కలిగించే విషయం. కెరీర్లో ఎన్నడూ లేని విధంగా అతణ్ని తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే అతడిపై వేటు వేస్తే రింకు సింగ్‌ను ఆడించాలి. అతను కూడా ఫామ్‌లో లేడు. కాబట్టి అభిషేక్‌ను తప్పించడం సందేహమే. అతను కుదురుకుంటే నిమిషాల్లో మ్యాచ్ ఫలితాలను మార్చేసే ఇన్నింగ్స్ ఆడతాడని అందరికీ తెలుసు. మరి ఫైనల్‌కు అయినా పొరపాట్లు సరిదిద్దుకుని.. మ్యాచ్ ఫలితాన్ని శాసించేలా తన మార్కు ఇన్నింగ్స్ ఆడతాడేమో చూడాలి.

# ప్రగ్యా జైస్వాల్: ఎ విజన్ ఇన్ గోల్డెన్ గ్లో



# సిద్ధు, నవీన్‌ల దారిలో రామ్...!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ గత కొన్నాళ్లుగా సక్సెస్ కోసం చేయని ప్రయత్నం లేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఆ స్థాయి విజయం రామ్ చూడలేదు. గత నాలుగు ఐదేళ్లుగా రామ్ చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద వర్కౌట్ కావడం లేదు. గత ఏడాది 'ఆంధ్రా కింగ్ తాలూక' సినిమాతో రామ్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. రివ్యూలు కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. రామ్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. దర్శకుడి యొక్క పనితనం కి కూడా మంచి మార్కులు పడ్డాయి. స్క్రీన్ ప్లే బాగుందని అంతా మెచ్చుకున్నారు. కానీ సినిమాకు కలెక్షన్స్ మాత్రం రాలేదు. చాలా మంది ఓటీటీలో సినిమాను చూసి వావ్ అన్నారు కానీ, థియేట్రికల్ రన్ సమయంలో మాత్రం అటువైపు వెళ్లలేదు. సినిమాకు ఎంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేద్దాం అన్నట్లుగానే ఉన్నారు.

**రామ్ ఆంధ్రా కింగ్ తాలూక సినిమా...**

ఆంధ్రా కింగ్ తాలూక సినిమా తర్వాత రామ్ సన్నిహితుల వద్ద చాలా ఆవేదన వ్యక్తం చేశాడని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఆ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న రామ్ తిరిగి కొత్త సినిమా పనిలో పడ్డట్లుగా తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం తనకు నమ్మకస్తుడు అయిన దర్శకుడు కిషోర్ తిరుమల వద్ద రామ్ ఒక కథను తీసుకున్నాడట. ఆ కథ తో పాటు మరో కథను రామ్ ఇప్పుడు డెవలప్ చేసే పనిలో ఉన్నాడు. రెండు కథల పై వర్క్ జరుగుతోంది. రామ్ కి ఒక రైటింగ్ టీమ్ ఉంటుంది. ఆ టీమ్ ఇప్పుడు ఆ రెండు కథలను ఫైనల్ చేసే విధంగా సిట్టింగ్స్ లో ఉన్నారు. ఇక్కడ చెప్పుకోవద్ద విషయం ఏంటంటే కథ చర్చల్లో రామ్ ప్రధానంగా పాల్గొంటున్నాడు. అధికారికంగా ఈ సినిమా కు రామ్ రైటర్ గా వ్యవహరించబోతున్నట్లుగా ఆయన సన్నిహితులు, మీడియా సర్కిల్స్ వారి ద్వారా సమాచారం అందుతోంది.

**సిద్ధుజొన్నలగడ్డ, నవీన్ పొలిశెట్టి....**

ఇప్పటికే నవీన్ పొలిశెట్టి, సిద్దు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోలు కథ విషయంలో చాలా ఇన్వాల్వ్ అవుతారు. అంతే కాకుండా రైటింగ్ విషయంలో ఇద్దరు హీరోలు పూర్తి ఇన్వాల్వ్‌మెంట్ అవుతారని టాక్ ఉంది. టైటిల్ కార్డ్ పడకున్నా దర్శకత్వం సైతం ఈ హీరోలు చేస్తారు అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు రామ్ కూడా రైటింగ్ పై పూర్తి ఫోకస్ పెట్టాడని తెలుస్తోంది. చాలా సినిమాలు చేసిన అనుభవం ఉన్న రామ్ కి రైటింగ్ పై పట్టు ఉండటం చాలా కామన్ విషయం. అయితే పూర్తి ఇన్వాల్వ్‌మెంట్‌తో రైటింగ్ పై దృష్టి పెట్టడం ఎంతవరకు సాధ్యం అని కొందరు భావిస్తున్నారు. సినిమా షూటింగ్‌కి ముందు స్క్రిప్ట్ విషయంలో రామ్ ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే మేకింగ్ సమయంలోనూ ఆయన ఇన్వాల్వ్‌మెంట్ ఉండే అవకాశం ఉంటుందని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు రామ్ తదుపరి సినిమా దర్శకుడు ఎవరు అనే విషయం లో క్లారిటీ రాలేదు.

**రామ్ నిర్మాణంలో కొత్త సినిమా...**

నవీన్, సిద్దు సినిమాలకు దర్శకులు కొత్త వారు పని చేస్తారు. దాంతో వీరి ఇన్వాల్వ్‌మెంట్ ఎక్కువగా ఉంటుందని అంటారు. అందుకే రామ్ సైతం తన తదుపరి సినిమాకి కొత్త దర్శకుడిని తీసుకుంటే అన్ని విధాలుగా బాగుంటుంది అనేది ఆయన కాంపౌండ్ ఆలోచనగా తెలుస్తోంది. కేవలం రైటింగ్ విషయంలోనే కాకుండా నిర్మాణంలోనూ రామ్ పాత్ర ఉండే అవకాశాలు ఉన్నాయి. తన సొంత బ్యానర్‌లో రామ్ ఈ సినిమాను నిర్మించే యోచన చేస్తున్నాడని తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనల్ అయ్యాక నిర్మాతలు ఎవరూ సెట్ కాకుంటే అప్పుడు రామ్ సొంతంగా రంగంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. మొత్తానికి రామ్ ఈసారి సొంత ప్రయోగం చేయాలని నిర్ణయించుకున్నాడు. మరి ఈ ప్రయోగం ఎంతవరకు సఫలం అవుతుంది అనేది చూడాలి. రామ్ గత చిత్రాల ఫలితాలు కచ్చితంగా రాబోయే సినిమాపై ఉంటుంది. దాన్ని అధిగమించే విధంగా ఈ సినిమా ఉండాలి అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com